'నీకు తెలీదులే, వెళ్ళు....'

# రావాలి...అభ్యుదయం రావాలి

• కామేశ్వర్ •

'ఏమేవ్ ?'

'.........'

'వింటున్నావా ?'

'ఇట్లా రమ్మంటె !'

'పొద్దస్తమానమూ వూరికే పిలుస్తూవుంటారు. ఏమిటి అంత ముంచుకొచ్చింది ?'

'నిన్నటి పేపరు చూచావా ?'

'అదొకటి ! పేపరు చూచేందుకుగూడా పైనుండి నా ముఖానికి !'

'మహిళాసంఘ అధ్యక్షురాలివై గూడా ఆ మాత్రం చూడకపోతే ఎట్లా.'

'నేను కావాలని కోరేనేమిటి. మీరేగా అన్నీ తెచ్చి కొంపమీద పెట్టడం...ఎవరు కావాలన్నారట ఆ ముష్టి పదవి.'

'వట్టి మట్టిబుఱ్ఱ నీది. కాకపోతే పేరుపైకొచ్చే మార్గాలు చెప్పుతేగూడా తెలుసుకోకుండా వున్నావే. నేను యీరోజు యింత ఉచ్ఛస్థితికి వచ్చానంటే, నా తెలివితేటలు కాకపోతే... మరేమిటంటావ్ ?'

'పదవిలో వున్నాననే సంతోషం తప్పితే, ఎందరు ఎన్నివిధాల మిమ్మల్ని గురించి అనుకుంటున్నారో మీకు తెలుసా ?'

'ఏమనుకుంటే యేం. ఏనుగు పోతుంటే కుక్కలు మొరుగుతాయి. అంతే. నన్నేమి చేయగలుగుతారు. సరేగాని నాకు ఇంకో మంచి ఛాన్సుంది. అది చెప్పేందుకే పిలిచా !'

'త్వరగా తెమల్చండి. ఎక్కడి పనులు అక్కడే వుండిపోయాయి.'

'గ్రామాల్లో పంచాయితీరాజ్యాలు వస్తూవున్నాయి. అంటె ప్రతి గ్రామం స్వయంపోషకంగా వుండి తన విషయాలు తానే చూచుకోవాలి. ఎటువంటి అవకాశాలు ! భూమి సిస్తులో కొంత భాగం ఆ గ్రామానికే ఖర్చుపెట్టాలట. చిన్న చిన్న తగాదాలు, తకరారు ఆ వూళ్లో ఎన్నుకోబడ్డ ప్రెసిడెంటు, సభ్యులు కలసి తీర్చాలిట. ఇంతకీ మనం పైకొచ్చేమార్గం వుందంటున్నా.'

'ఆ! ఏడిసింది వున్న తాహతులు చాలవు. యూనియన్ ప్రెసిడెంటుగా వున్నారనేగాని... అందువల్ల ఎవరికైనా ఉపయోగం చేశామంటె సున్న. లైటు బొజార్లలో రాత్రిళ్ళు లేనందుకు తిట్లు. అబ్బ మొన్న నేను కొత్తపేటనుంచి వస్తూవుంటే, నన్ను చూచి మిమ్మల్ని నానాబూతులూ తిడుతున్నాడు "కిరసనాయిల్ వాడికి చాలుతే కసట్రా వూళ్లో లైటు వెలిగించేద్ది" అని ఒకడు. మరోడు 'వీడు చస్తేగాని యీ వూరి రోడ్లు బాగుపడే మార్గం లేదురా ! ఇంకొకడు అప్పుడే చస్తాడట్రా, రావుసాహెబ్ లరా, రావుబహద్దూరు, ఇంకా ఎన్ని అలాంటివి సంపాదించాలో' వినలేక త్వరత్వరగా వచ్చేశాను. ఇవేగా మీరు పొందే ఘనతలు.'

'ఎవరో రౌడీ వెధవలనుకుంటే, మన గౌరవం తగ్గుతుందా. సత్యాగ్రహంచేసినవాణ్ణి యీవూళ్లో నేనొకణ్ణి తప్పితే మరోడు నేనని నా యెదుట చెప్పమను. అందుకే కమిటీ ప్రెసిడెంటుగా నన్నే యెన్నుకొన్నారు. పిచ్చివాళ్ళయి ఎన్నుకొన్నారా ? నేనైతేనే తిండి, బట్ట సక్రమంగా ప్రజలకు అందజేస్తానని నమ్మకం వుండబట్టిగాని, వేరే ఎవరూ లేక నా ?'

'అదేనండీ మనల్ని యింతవరకూ తెచ్చింది. ఆ కమిటీ అంటూ దాన్లో చేరారు. మొన్న మీరు వూళ్లో లేరు. ఓ వందజనం ఇంటిముందు గుమిగూడారు. అంతకుముందు నేను యింటికి తాళం వేసి పక్కింటి ఆవిడతో కబుర్లు చెపుకుంటున్నా, ఏం చెబుదునూ, ఒకటేగోల 'తలుపు బద్దలుకొ

ట్రుంత్రాలా అని కొందరూ. 'లోపల వుండేది మన సొమ్మే గాక వీని అబ్బ సొమ్మటా' అని మరి కొందరూ.

'నిముష నిముషానికి ప్లేటు మారుస్తూ అన్ని తాహతులు నాకే కావాలంటూ—మన కడుపులు కాలుస్తున్నాడు' అంటూ గోలచేయడం మొదలు పెట్టేరు. 'వాడు లేంది మనం, ఏమంటే లాభమేమిరా' పోదాం పదండి అంటూ అందులో ఓ ముసలాడు వారిని తీసికెళ్లాడు. ఎందుకొచ్చిన గొడవలండీ యివి—కృష్ణా, రామా అంటూ వున్న మటుకు తిని పూరుకోక.

'ఈ విషయం నువు చెప్పకపోతే నాకు తెలియ లేదనుకొన్నావా? నేనంటే వెధవల్ని పాతేస్తును. పోలీసుకి రిపోర్టిచ్చా, ఈమారు అలాంటి హంగామా చేస్తే కబురుచేయమన్నారు. వెధవల్ని కడ్డీలవెనక్కి పంపుతే రోగం కుదురుతుంది. మన కంటే గొప్పనాయకులే యిలాంటి తుంటరిమూక చేత నానా యిబ్బందులు పడుతున్నప్పుడు, మనం ఆమాత్రం వూర్లో భరించలేకపోతే ఎట్లా? దాన్నే ఆత్మసంయమనమంటారు. ఈ రాజకీయాల్లో అది యీ సమయాల్లో చాలా అవుసరం. కష్టేఫలీ అన్నారు. ముందుగా కొద్దిగా కష్టంగానే వున్నా సహించాలి. భయపడిపోతే—అదుగో! చెప్పేనే రేపు రాబోతున్న ఘానున్న. దానితో మన ప్రతిభ వెలిగిపోవాలి.

'ఎప్పటికి అట్లా పొరబడకండి. ఇప్పుడు ప్రజలు మీరు అనుకునేంత మూఢులుగా లేరు. అందరూ నిజాన్ని తెలుసుకోలేకపోయినా, కనీసం ఒకరు చూపే మార్గంలోనయినా, నడుచుకోటానికి సన్నద్ధులుగా వున్నారు. పంచాయితీకి మీరు చెప్పినట్లు అన్ని అవకాశాలు యిస్తే తప్పకుండా మీరు ప్రెసిడెంటు కారని నా ధృఢ నమ్మకం.

'ఏమిటీ! జోతిషం చెబుతున్నావే జోతిషం! రెండు సంవత్సరాలు, ప్రజలకోసం జైల్లోపడి మ్రగ్గిపోయానే. 20 సంవత్సరాలనుండి బోర్డుకు సేవజేస్తున్నానే. ఈ ఊళ్లో ఏ మీటింగు జరిగినా అధ్యక్షస్థానం అలంకరించవలసింది నేనే. అటువంటప్పుడు నేనుకాక మరోడు ఎలావస్తాడు! అదీ చూస్తావుగా?

'ఆ జైలుకెళ్లారు మహాగొప్పగా. అందరూ అదే చెప్పుకుంటున్నారు. 'జైల్లోనుండి బయటికొచ్చేలోపల బతుకుతానో చస్తానోఅని, దాయాదులబాధ నేను పడలేనని, ఆస్తి రాసిచ్చి పోయారని అప్పుడు ఊరంతా పాక్కిపోయింది. తెలివైన ఘటం అంటూ అరోజే అన్నారు. పిల్లి కళ్లు మూసుకొని పాలుతాగినంతమాత్రంచేత ఎవరూ చూడ్లేదనుకోటం పొరపాటు.

'ఎన్ని రోజులు సాగుతాయండీ మీరు చేసే తంత్రాలు. గొప్పగొప్పవాళ్ళకు అన్ని అందజేయటమే గాని, బీదవాళ్ళ పరిస్థితి గమనించారూ? ఈ కాటకపు రోజుల్లో కూటికీ గుడ్డకీ ఎంత అగచాట్లు పడుతున్నారో. మనం సౌఖ్యంగా వుంటే సరా—వాళ్ళగోడు కొట్టుకుపోతున్నా, మనకు పిల్లాజల్లా నాస్తి అయ్యారు. లేకుంటే బాగానే వుండకపోయుంటా!

'నీకు తెలీదులే, వెళ్లు రావాలి! అభ్యుదయం రావాలి! స్వాతంత్ర్యానికి ఇంకా టైముంది. ఇదుగో నేను స్టేషనువరకూ వెళ్ళివస్తాగాని ఇల్లు భద్రం.

నమ్మకము అమూల్యమైనది.




విద్యార్థులు సదా కోరునది

కృష్ణవేణి సిరా

త్వరగా ఆరుతూ సాఫీగ వ్రాస్తుంది.

ఎట్టి చెడుపు చేయదు.

మద్రాసు, దక్షిణజిల్లాలకు డిస్ట్రిబ్యూటరు!

సి. ఆర్. తిరుమలప్రసాద్,

141, గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు 1.